# వర్షాలపై అప్రమత్తంగా ఉండండి : ఎమ్మెల్యే

**పటాన్‌చెరువు, జులై 19, ప్రభాతవార్త :**

గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలు, రానున్న రోజుల్లో మరిన్ని భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణశాఖ హెచ్చరికల నేపథ్యంలో పటాన్‌చెరువు నియోజకవర్గ పరిధిలోని అన్ని స్థాయిల అధికారులు, ప్రజాప్రతినిధులు అప్రమత్తంగా ఉండడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండాలని పటాన్‌చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సూచించారు. వర్షాల నేపథ్యంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో మాట్లాడారు. ప్రధానంగా వరద ముంపు ప్రభావిత ప్రాంతాలలో పర్యటించి, ప్రజలకు తగు జాగ్రత్తలు సూచించాలని కోరారు. మండల స్థాయిలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేసి విద్యుత్తు, రెవెన్యూ, పోలీస్‌శాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో చెరువులకు గండ్లు పడకుండా చూడాలని ఆదేశించారు. జీహెచ్‌ఎంసి, మున్సిపాలిటీల పరిధిలో డిఆర్‌ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.



# మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట వార్త

## సెక్స్ వర్కర్లకు రేషన్ బియ్యం పంపిణీ



రేషన్ బియ్యం పంపిణీ చేస్తున్న న్యాయమూర్తి

**సంగారెడ్డి టౌన్, జులై 19, ప్రభాతవార్త:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరరకు జిల్లా న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి యస్ శశిధర్‌రెడ్డి సూచనలతో బుధవారం స్కోప్, ఎన్‌జిఓల ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జె హన్మంత్‌రావు సెక్స్ వర్కర్లకు రేషన్ బియ్యం పంపిణి చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి హన్మంత్‌రావు మాట్లాడుతూ సెక్స్ వర్కర్ల హక్కులు, అవసరాలు తీర్చుటకు ఎన్‌జిఓలు పని చేస్తున్నాయన్నారు. ప్రభుత్వ పథకాలు అందుకోవడానికి రేషన్‌కార్డులు కొరకు సహకారం చేస్తామన్నారు. చిన్నారులను విధిగా పాఠశాలలకు పంపాలని వర్కర్‌లకు సూచించారు. న్యాయ సహాయం కొరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్కెప్ ఎన్‌జిఓ ప్రాజెక్టు డైరెక్టర్ ఉప్పలయ్య పాల్గొన్నారు.



తిరుమల శ్రీవారి సన్నిదిలో కూచిపూడి నృత్యంలో ప్రతిభ చాటిన అక్షయ, అభినందిస్తున్న కుటుంబ సభ్యులు

## తిరుపతిలో ప్రతిభ చాటిన అక్షయ

### 300 మంది కళాకారులతో ప్రదర్శన

**సదాశివపేట, జులై 19, ప్రభాతవార్త:** ఆంధ్ర ప్రదేశ్‌లోని చిత్తూర్ జిల్లా తిరుమల కొండపై కొలువున్న శ్రీ వెంకటేశ్వర స్వామి సన్నిదిలో నిర్వహించిన నాట్య కళా ప్రదర్శనలో సదాశివపేట పేరును అందరు తలచేలా ఆ విద్యార్థిని కళా ప్రదర్శనను ప్రదర్శించింది. సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణానికి చెందిన బిఆర్‌ఎస్ నాయకులు, ఆత్మకూర్ నాగేష్ తనయ అక్షయ ఆత్మకూర్ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వారి సన్నిదలో జాతీ స్థాయి నాట్య కళా ప్రదర్వన నిర్వహించారు. కళాప్రదర్శనలో వివిధ రాష్ట్రాలకు చెందిన 3వందల మంది చిన్నారులు పాల్గొని కళా ప్రదర్శనలు ప్రదర్శించారు. సదాశిపేట పట్టణానికి చెందిన విద్యార్థిని ఆత్మకూర్ అక్షయ కూచిపూడి నాట్యంను ప్రదర్శించి సభికులను మంత్రముగ్దుల్ని చేసి బహుమతిని అందుకుంది. తన కూతురు అక్షయ కళా ప్రదర్శనలో ప్రతిభ చాటి బహుమతి అందుకోవడం ఆనందంగా ఉందని తండ్రి ఆత్మకూర్ నాగేష్ ఆనందం వ్యక్తం చేశారు.

## ముత్తిరెడ్డి బిఆర్‌ఎస్ పార్టీకి పెద్ద ముప్పు

### కేసిఆర్ మూడోసారి సీఎం కావాలంటే ముత్తిరెడ్డి తప్పుకోవాలి

### స్థానికుడైన తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి

### బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మండల శ్రీరాములు



సమావేశంలో మాట్లాడుతున్న మండల శ్రీరాములు

**చేర్యాల,జులై 19, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రజలు కేసిఆర్ 3వసారి సీఎం కావాలని కోరుకుంటున్నారని, ఏ రాష్ట్రంలో లేని విధంగా బ్రహ్మాండమైన పాలన తెలంగాణలో ఉందని, స్థానికుడైన తనకు ఒకసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి ఈ ప్రాంత ప్రజల రుణం తీర్చుకుంటానని బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఆప్కో మాజీ చైర్మన్ మండల శ్రీరాములు అన్నారు. బుధవారం పట్టణంలో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక కళ్యాణి గార్డెన్‌లో ఏర్పాటు చేసిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశంలో మండల శ్రీరాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు కోలాటాల, బోనాలతో, ఒగ్గు కళాకారుల నృత్యాలతో పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం మండల శ్రీరాములు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గ ప్రజలు అభివృద్ధి చేసే ఎమ్మెల్యే కావాలని కోరుకున్నారే తప్పా బినామీల పేర్లపై భూములు కబ్జాలు చేయడం,హత్యలు చేయించే వారిని కావాలనుకోలేదన్నారు.ఎక్కడ చూసిన కబ్జాలు, హత్యలే తప్పా అభివృద్ధి లేదన్నారు. ముత్తిరెడ్డికి ఎక్కడైన భూమి మంచిగ కనిపిస్తే చాలు ఇద్దరి మధ్య తగాదాలు పెట్టించి, అక్రమంగా కేసులు భనాయించి తన బినామీలపై భూములను ఎక్కించుకుంటాడన్నారు. స్థానిక ప్రజాప్రతినిధుల నిధులను కూడా పక్కదోవ పట్టిస్తూన్నాడన్నారు. సిఎం కేసిఆర్ చేస్తున్న అభివృద్ధి పనులను, పథకాలను చూసి దేశం తన వైపు చూస్తుంటే, ముత్తిరెడ్డిలాంటివాళ్ళు పార్టీకి ముప్పుతెస్తున్నారన్నారు. పార్టీలో ఇలాంటి వారు ఉంటే పార్టీకి పెద్ద ముప్పేనన్నారు.

### పార్టీ ఆశీర్వదిస్తే ఈ ప్రాంతానికి సేవా చేసి రుణం తీర్చుకుంటా

జనగామ నుండి పోటి చేసేందుకు స్థానికుడైన తనకు అవకాశం ఇస్తే ఈ ప్రాంతానికి సేవ చేసి తన రుణం తీర్చుకుంటానని, ముత్తిరెడ్డికి టికెట్ ఇస్తే మాత్రం డిపాజిట్ కూడ రాదని తెలిపారు. టిడిపి హాయంలో రెండు సార్లు ఎమ్మెల్యేగా పోటి చేసి ఓడిపోయానని, తనకు నియోజకవర్గంలో చాలా మంది అభిమానులున్నారని, స్థానికుడైన తనకు ఒక అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్యాయంగా పేదల భూములు లాక్కొని డబ్బు సంపాదించుకుంటున్నాడే తప్పా, పార్టీ, అభివృద్ధిపై ఎలాంటి ఆలోచననే లేదన్నారు.ఐ.ముత్తిరెడ్డి ఎలాంటి వ్యక్తి అనేది తన కూతురే స్వయంగా చెబుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బోయిని రాజు, బోట్ల జీవరత్నం, వజ్జ పరశురాములు, ఎదునూరి మల్లేశం, మార్కండేయ, గాజుల నరేష్, పోతుగంటి కనకయ్య, చొప్పరి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నేడు చైర్మన్‌గా మహ్మద్ తన్వీర్ ప్రమాణ స్వీకారం

**జహీరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** ఈ నెల 20వ తారీఖున తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ చైర్మన్‌గా హైద్రాబాద్‌లోని బషీర్‌బాగ్‌లోని పరిశ్రమల భవనంలో ఉదయం 10 గంటలకు మహ్మద్ తన్వీర్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రమాణ స్వీకారం కార్యక్రమానికి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, ఎమ్మెల్యే కవిత, ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావు కొనింటిలతో పాటు జిల్లా ఎమ్మెల్యేలు బిఆర్‌ఎస్ నాయకులు హాజరవుతున్నట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు. జహీరాబాద్ నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని నాయకులు సూచించారు.

## సంగారెడ్డి డిఎస్‌పిగా రమేష్ కుమార్

**సంగారెడ్డి టౌన్, జులై 19, ప్రభాతవార్త:** సంగారెడ్డి డిఎస్‌పిగా జె రమేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. 1998 బ్యాంక్‌కు చెందిన రమేష్‌కుమార్ ఇంత వరకు సైబరాబాద్ ఇన్స్‌పెక్టర్‌గా విధులు నిర్వహించి పదోన్నతిపై సంగారెడ్డికి డిఎస్‌పిగా బదిలీపై వచ్చారు. డిఎస్‌పిగా బాధ్యతుల స్వీకరించిన రమేష్‌కుమార్ మర్యాద పూర్వకంగా జిల్లా ఎస్‌పియం రమణకుమార్‌ను కలిశారు. శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానని, ప్రజలు అందుకు తమ వంతు సహకరించాలని కోరారు.

# పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం తప్పకుండా ఆలోచిస్తుంది

### సమ్మెను వెంటనే విరమించి విధుల్లో చేరాలి : మంత్రి తన్నీరు హరీష్‌రావు



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, జులై 19, ప్రభాతవార్త :** వరా్షకాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు వ్యాపిస్తాయి.. ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతాయి..దీంతో అంటువ్యాధులు పెరిగే అవకాశం ఉంటుందని పారిశుద్ధ్య కార్మికుల సమస్యలను ప్రభుత్వం తప్పకుండా అలోచన చేస్తుందని కార్మికులు వెంటనే సమ్మె విరమించి విధుల్లో చేరాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు విజ్ఞప్తి చేశారు. బుధవారం అయన మాట్లాడుతూ ఇటీవల సిఎం కెసిఆర్ అడగకుండానే వెయ్యి రూపాయాల వేతనాన్ని పెంచారని గుర్తు చేశారు. సిఎం కెసిఆర్ దృష్టిలో పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు ఉన్నాయని సమయానుకూలంగా నిర్ణయం తీసుకుంటారని భరోసా ఇచ్చారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మీతో చర్చలు జరిపి తప్పకుండా వీలైనంత వరకూ త్వరితగతిన సాయం చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు సమ్మెను విరమించి అందరూ పని చేయాలని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా పారిశుద్ధ్య కార్మికులకు సిఎం కెసిఆర్ వేతనాలు అందిస్తున్నారని తెలిపారు. గత పాలకులు రూ. 500 నుంచి వెయ్యి కూడా ఇవ్వలేదన్నారు. పారిశుద్ధ్య కార్మికులు గౌరవంగా బతకాలనే ఉద్దేశ్యంతో అడగకుండానే సిఎం కెసిఆర్ రూ.8,500 నుంచి రూ.9,500లకు పెంచారని తెలిపారు. పనికి మాలిన రాజకీయాలు చేసే పార్టీల మాటలు నమ్మిమోసపొవద్దన్నారు. అర్హత కలిగిన కార్మికులను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శిగా గుర్తింపు ఇవ్వాలని అడుగుతున్నారని సిఎం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో కార్మికులు సమ్మెను విరమించి సహకరించాలన్నారు.

### నిరుద్యోగులకు ఇది ఓ వరం

ఎలాంటి అర్హతలు, ఫీజు కట్టాల్సిన అవసరం లేదని ఇక్కడ శిక్షణ తీసుకుంటే ఉపాధి గ్యారంటి అని తమ కాళ్లపై తాము నిలబడాలని ఈ సెట్విన్ శిక్షణా కేంద్రం ఓ వరం అని మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట నియోజకవర్గంలోని 1500 మంది భవన నిర్మాణ కార్మిక కుటుంబ సభ్యులకు శిక్షణతో పాటు మిషన్లు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మంత్రి తెలిపారు. జిల్లా కేంద్రంలోని విపంచి అడిటోరియంలో సెట్విన్ అధ్వర్యంలో 500 మంది మహిళలకు కర్టెన్స్, గార్మెంట్స్,స్టిచింగ్ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ, ఎండి వేణుగోపాల్‌రెడ్డి, సెట్విన్ జిల్లా అధికారి అమీనా, ప్రజాప్రతినిధులతో కలిసి బుధవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఉచిత శిక్షణ కుటుంబాలకు ఎంతో అసరా నిలుస్తుందన్నారు. లీడ్ బ్యాంకు మేనేజర్, సెట్విన్ అధికారులు సమన్వయంతో బ్యూటీషియన్ డిప్లొమా చేసి సర్టిఫికెట్ పొందిన వారికి స్వయం ఉపాధి కింద బ్యాంకు రుణాలు అందించేలా చూడాలన్నారు. బ్యూటీషియన్ డిప్లొమా యేడాది శిక్షణ పొందిన 41 మంది మహిళలకు, గార్మెంట్స్ మేకింగ్ డిప్లొమా శిక్షణ పొందిన 40 మంది మహిళలకు మంత్రి చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందించారు.

### నూతన భవన అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన

సిద్దిపేట అర్బన్ మండలం ఎల్లుపల్లి-మిట్టపల్లి పరిధిలోని కేజీబీవీ అఫ్ గ్రేడ్ జూనియర్ కళాశాలకు రూ.2.30 లక్షలతో నూతన భవన అదనపు తరగతి గదుల నిర్మాణ పనులకు జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, కలెక్టర్ ప్రశాం త్‌జీవన్ పాటిల్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అలాగే మనోహరాబాద్-కొత్తపల్లి రైల్వే లైన్‌పై రంగధాంపల్లి వద్ద మెదక్-ఎల్కతుర్తి జాతీయ రహదారిపై రూ.55 కోట్లతో నాలుగు వరసల ఆర్వోబి రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, రాజనర్సు, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, కొండం సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.



పట్టణంలో రేషన్ దుకాణాన్ని తనిఖీ చేస్తున్న సెంట్రల్ బృందం అధికారులు

## రేషన్ షాపులను సందర్శించిన సెంట్రల్ టీం అధికారులు

**సిద్దిపేట రూరల్, జులై 19, ప్రభాతవార్త :** 2020-23లో తెలంగాణ రాష్ట్రంలో జాతీయ అహార భద్రతా చట్టం 2013 ఫేజ్-11 పనితీరును పర్యవేక్షించడానికి బుధవారం సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ కమ్యూనికేషన్,స్టడీస్, సెంట్రల్ టీం అధికారులు జిల్లాలో పలు రేషన్ షాపులను సందర్శించి కార్డుదారులతో జాతీయ అహార భద్రతా చట్టం అమలు పనితీరుపై అరా తీశారు. మధ్యాహ్న భోజన పథకం తీరుతెన్నులు పరిశీలించడానికి గవర్నమెంట్ గర్ల్స్, ప్రైమరీ స్కూల్ సిద్దిపేటను సందర్శించి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్‌లో అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీ సీఈఓ రమేష్, డిఎస్‌ఓ బ్రహ్మరావు, డిఈవో తదితర అదికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అలాగే పట్టణంలోని పలు రేషన్ దుకాణాలను తనిఖీ చేశారు.

### సెంట్రల్ బృందానికి రేషన్ డీలర్ల సమస్యలు విన్నపం

కాగా రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కూర ప్రకాష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగరి నాగరాజులు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సెంట్రల్ అధికారుల బృందానికి అందించారు. రేషన్ డీలర్లకు రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనం రూ.30 వేలు చెల్లించాలే లేదా ఇతర రాష్ట్రాల మాదిరిగా కమిషన్ పెంచి అదుకోవాలని కూర ప్రకాష్, వంగరి నాగరాజులు కోరారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే కమిషన్ రూ.10 రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే కమిషన్ రూ.70 మొత్తం కలిపి రూ.80 డీలర్లకు ఇస్తున్నారని ఇవి ఏమి సరిపోక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రేషన్‌షాపు నిర్వహణకు అద్దె, బియ్యం దిగుమతి హమాలి బియ్యం తూకం చేసే సహాయకునికి కరెంటు బిల్లు తదితర ఖర్చులతో ప్రభుత్వం ఇచ్చే కమిషన్ సరిపోవడం లేదన్నారు. రేషన్ షాపుల ద్వారా మరిన్ని సరుకులు పేద ప్రజలకు అం దించి మా సేవలు వినియోగించుకోవాలన్నారు.

# ఆధ్యాత్మిక సేవలో ఆలయ అభివృద్ధికి కృషి

### మంత్రి తన్నీరు హరీష్‌రావు



సంతోషిమాత దేవాలయం నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** శ్రీ సంతోషిమాత దేవాలయం నూతన పాలకమండలి ఆధ్యాత్మిక సేవలో అలయ అభివృద్ధికి కృషి చేయాలని మంత్రి తన్నీరు హరీష్‌రావు సూచించారు. జిల్లా కేంద్రంలో కొలువైన మహిమాన్విత పుణ్యక్షేత్రం శ్రీ సంతోషి మాత దేవాలయ నూతన పాలక మండలి ప్రమాణ స్వీకారోత్సం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన పాల్గొని మాట్లాడారు. రూ.50 లక్షలతో దేవాలయంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. ఎన్నో యేండ్ల కోరిక దేవాలయ తూర్పు ద్వారాం వచ్చే శ్రావణ మాసంలో అద్బుతమైన రాజగోపురంతో ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. అలయ అభివృద్ధికి తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ మంచి అరోగ్యం కోసం యోగ చేయాలన్నారు. నూతన పాలకమండలి సభ్యులను శాలువాలతో సత్కరించి అభినందించారు. అంతకు ముందు మంత్రి హరీష్‌రావుకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలుకగా అమ్మవారికి నూతన వెండి మకర తోరణం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాలక మండలి చైర్మన్ మాంకాల నవీన్‌కుమార్‌తో పాటు సభ్యులు మంత్రి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశారు.కాగా ఈనెల 25 నుంచి 10 రోజుల పాటు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో శ్రీ సంతోషిమాత దేవాలయం పాలక మండలి, వాసవీక్లబ్ అధ్వర్యంలో నిర్వహించే ఉచిత యోగా శిక్షణ శిబిరం పోస్టర్ అవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ రోజాశర్మ, మాజీ చైర్మన్ రాజనర్సు, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ సభ్యులు సాయిరాం, ఎఎంసి చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి, ధర్మకర్తలు సత్యంగౌడ్, ప్రభాకర్, అమర్,కళ్యాణి, సువర్ణ, మాజీ పాలక మండలి చైర్మన్‌లు కాశీనాథ్, వీరేశం, అలయ అర్చకులు రామకృష్ణ, అధికారులు శివరాజ్, రంగారావు, విశ్వనాథ్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### నిర్మాణ రంగం ఉపాధికి ఊతం

నిర్మాణ రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం అసక్తి చూపే ఉమ్మడి మెదక్ జిల్లా వాసులకు కల నెరవేరిందని.. సిద్దిపేటలోని శాశ్వత నైపుణ్య భవన నిర్మాణంతో నిర్మాణ రంగ నిరుద్యోగులకు ఊరట కలుగుతుందని రాష్ట్ర అర్థిక, అరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండల శివారులోని ఏఆర్ సబ్ హెడ్ క్వార్టర్స్ ఎక్స్ రోడ్ మందపల్లి వద్ద రూ.10 కోట్లతో నిర్మించ తలపెట్టిన న్యాక్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. రాష్ట్రంలోనే మోడల్‌గా ఉండేలా న్యాక్ భవన నిర్మాణం ఉండాలని అదేశించారు. న్యాక్ సెంటర్‌లో ప్రతి యేటా 300 మంది నిర్మాణ రంగ కార్మికులకు శిక్షణ లభిస్తుందన్నారు. యువత శిక్షణ కోసం హైదరాబాద్‌లోని హైటెక్ సిటిలో ఉన్న న్యాక్ వరకు వెళ్లకుండా సిద్దిపేటలోనే ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్, జిల్లా పరిషత్ చైర్మన్ రోజా శర్మ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో పట్టణ ప్రజల ఇబ్బందులపై దృష్టి సారించాలి

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు : అత్తు

**సిద్దిపేట రూరల్, జులై 19, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణంలో కురుస్తున్న వర్షానికి మెయిన్ రోడ్లు వరదనీటితో నిండిపోయి ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్ పట్టించుకున్న పాపానపోవడం లేదని పట్టణ కా ంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. బుధవారం వరదనీటిలో నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వర్షపు నీటిని అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలోకి తరలించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. రోడ్లపై వర్షపు నీరు నిలవడంతో బాటసారులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షాలు కురుస్తున్న మున్సిపల్ చైర్మన్, కమిషనర్ పట్టించుకోవడం లేదన్నారు. మున్సిపల్ పాలకమండలి, అధికారులు స్పందించి వర్షాలతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. అయన వెంట పార్టీ నాయకులు గాయాజుద్దీన్, మధు, రశీద్ తదితరులు ఉన్నారు.



వరదనీటిలో నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

# తునికి నల్ల పోచమ్మ ఆలయం వద్ద ఏరులై పారుతున్న మద్యం

### మద్యం సేవించడానికి గదులు ఏర్పాటు
### అధిక ధరలతో భక్తుల నిలువు దోపిడీ
### పట్టించుకోని ఆబ్కారీ సర్కిల్ అధికారులు



తునికి శ్రీ నల్లపోచమ్మ ఆలయ షాపులలో బెల్టు షాపులు నిర్వహించి, సిట్టింగ్ ఏర్పాటు చేసే షాపుల దృశ్యం

**కౌడిపల్లి, జులై 19, ప్రభాతవార్త:** జిల్లాలోనే రెండవ పెద్ద జాతరగా పేరు గాంచిన తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం వద్ద మద్యం ఏరులై పారుతుంది. తునికి గ్రామ శివారులో వెలసిన పోచమ్మ ఆలయం దేవాదాయ ధర్మ దాయ శాఖ ఆదీనంలోకి వచ్చిన నాటి నుండి ప్రతి యేట ఆలయ ప్రాగంణంలో గల వ్యాపార దుకాణాలకు ఈఓ ఆధ్వర్యంలో నిర్వహించే వేలం పాటలో అధిక ధరకు పాట పాడి దుకాణాలను దక్కిం చుకున్న వ్యక్తులు ప్రభుత్వం అనుమతులు లేకుండా బెల్టు షాపు దుకాణాలను (వైన్స్ దుకాణాలుగా) మార్చి ఆలయంకు వచ్చే భక్తులకు అధిక ధరలకు మద్యం బాటిల్స్‌ను విక్రయించి సొమ్ము చేసుకోవడం యజమాన్లు చేస్తుంటారు. కాగా ఈ యేడు ఈఓ, దేవాదాయ కమిషనర్ వేలం పాటకు ముందుగానే ఆలయం చుట్టూ కిల్లో మీటర్ దూరం వరకు ఎలాంటి మత్తు పదార్థాలు, మద్యం విక్రయం చేయవద్దని గట్టి హెచ్చరించిన విషయం విధితమే. ప్రభుత్వ అధికారుల హె చ్చరికలను లేక్క చేయకుండా ఈ యేడు సైతం శ్రీ నల్ల పోచమ్మ ఆలయ ఆధీనంలో ఉన్న నాల్గు దుకాణాలను దక్కించుకున్న వారు నెలసరి ప్రభుత్వ వేతనం లాగా పెద్ద మొత్తంలో డబ్బులను నర్సాపూర్ సర్కిల్ ఆబ్కారి అధికారులకు ముట్ట చెప్పి, తమ ఇష్టారాజ్యంగా మద్యం బాటిల్స్‌ను దుకాణాలలోనే దర్జాగా స్టాల్స్‌గా పెట్టి భక్తులకు అధిక ధరలకు విక్రయించి వారి జెబ్బులకు తూటులు పొడుస్తున్నారు. వీరితో పాటు ఆలయానికి 2 వందల మీటర్ల దూరంలో మరో నాల్గు దుకాణాలు కలిపి 8 దుకాణాలలో మంచి పేరున్న బ్రాండులతో కూడిన మద్యం బాటిలతో బెల్టు షాపుల వ్యాపారం మూడుపువ్వులు ఆర కాయలుగా'అనే చందంగా మద్యం విక్రయం చేస్తున్నారు. ప్రతి యేడు మద్యం అమ్మకాలు కౌడిపల్లి మండలంలో పెరిపొయినందున గత యేడాధిలోనే ప్రభుత్వం రెండు వైన్స్ దుకాణాలకు అనుమతులు ఇచ్చినారు. కాగా ప్రతి వారంలో మూడు రోజులు అనగా మంగళ, గురు, ఆదివారం రోజుల్లో ఆలయంకు భక్తులు పెద్ద మొత్తంలో దర్శించుకోవడానికి వచ్చే రోజుల్లోగా ఆలయ పరిసరా ప్రాంతాలో 12 బెల్టు షాపులు ఏర్పాటు చేసుకోని మద్యం విక్రయాలు జరుగుతుంటాయి. కాగా తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయ దుకాణాలను దక్కించుకున్న వారు కిరాణ షాపుకు బదులుగా మద్యం బాటిల్స్‌ను పెద్ద మొత్తంలో నిలువ చేసుకుంటూ మద్యం వ్యాపారం దర్జాగా నడిపిస్తున్నారు. జిల్లాలోనే తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆలయం, ఏడుపాయల వనదుర్గా దేవి ఆలయం, ఆసియాలోనే రెండవ స్థానం కల్గిన చెర్చిని దర్శించుకోవడానికి ఉమ్మడి మహానగరాల నుండియే కాకుండా చుట్టు ప్రక్కల జిల్లాల నుండి అధిక మొత్తంలో భక్తులు వస్తుంటారు. ఇదే అదనుగా భావించిన 765డి రహదారికి ప్రక్కల గల వ్యాపారులు ధర్మాసాగర్ గేట్ నుండి మొదలుకొని తునికి గేట్ వరకు సైతం బెల్టు షాపులు ఏర్పాటు చేసి విక్రయాలు చేయడంతో ప్రతి ఆది వారం రెండు నుండి ఐదు రోడ్డు ప్రమాదాలు జరగడం పరిపాటుగా మారింది. ఇంత జరుగుతున్న అటు ఎక్సైజ్ శాఖ అధికారులు గాని, ఇటు పోలీసు శాఖ వారు గాని ఏమి పట్టించుకోకా వారికి వచ్చే ప్రతి నెలసరి మాములకై పనులు చేస్తుంటారని మేధావులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ధర్మాసాగర్ గేట్ నుండి మొదలు కొని తునికి గ్రామం వరకు బెల్టు షాపులు కుక్క గోడుగుల ఏర్పాటు చేసుకోని మద్యం ప్రియులకు ప్రభుత్వం ప్రకటిం చిన మద్యం ధరల కంటే రూ.20ల నుండి రూ. 60ల వరకు అధిక ధరలకు మద్యం విక్రయించి మందుబాబులను నిలువు దోపిడి చేస్తున్నారు.ఇదే విషయంపై నర్సాపూర్ ఎక్సైజ్ సిఐని వివరణ కోరగా తునికి శ్రీ నల్ల పోచమ్మ ఆల యం వద్ద మద్యం విక్రయాలు చేస్తున్నట్లు ఎలాంటి పిర్యా దులు రాలేవని, ప్రభు త్వం అనుమతులు లేకుండా మద్యం విక్రయం చేసే వారిపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షిం చడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇప్పటికైనా ఎక్సైజ్ జిల్లా ఉన్న తాధికారులు పోచమ్మ ఆలయం వద్ద మద్యం విక్రయం చేసే వ్యాపారు లపై ఆకస్మికంగా దాడులు జరిపి, వారిపై కేసులు నమోదు చేసి, ఇలాంటి వ్యవహారం పునరావృత్తం కాకుండా చూస్తారో వేచిచూద్దాం.



సీపీ శ్వేతను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందిస్తున్న నూతన ఏసీపీ సురేందర్‌రెడ్డి

## సిద్దిపేట ఏసిపిగా బాధ్యతలు స్వీకరించిన సురేందర్‌రెడ్డి

**సిద్దిపేట రూరల్, జూలై 19, ప్రభాతవార్త :** సిద్దిపేట నూతన ఏసీపీగా కేతిరెడ్డి సురేందర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సీపీ కార్యాలయంలో సీపీ శ్వేతను మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందించారు. ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన సురేందర్‌రెడ్డిని సీపీ అభినందించారు. సురేందర్‌రెడ్డి 1998లో ఎస్ఐగా పోలీసుశాఖలో చేరి ఉమ్మడి మెదక్ జిల్లాలో పనిచేశారు. 2010లో సీఐగా పదోన్నతి పొంది మెదక్, మహబూబ్‌నగర్, సంగారెడ్డిజిల్లాలో పనిచేశారు. ఇటీవల పదోన్నతి పొంది సిద్దిపేట నూతన ఏసీపీగా బదిలీపై వచ్చి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తానన్నారు. ప్రజలకు ఏదైనా సమస్య ఉంటే నేరుగా వచ్చి తనకు తెలియజేయాలన్నారు. శాంతిభద్రతల కోసం ప్రజాప్రతినిధులు, ప్రజలు సహరించాలన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో సేవలు అందిస్తానని తెలిపారు.

## స్వామి వారి సన్నిధిలో వేలంపాట



వేలంపాటలు నిర్వహిస్తున్న ఆలయ పాలక మండలి, అధికారులు

**కొమురవెల్లి, జూలై 19, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని శ్రీమల్లికార్జున స్వామి దేవాలయంలో బుధవారం ఈవో బాలాజీ, పాలక మండలి చైర్మన్ గీస బిక్షపతి ఆధ్వర్యంలో వేలంపాటలు నిర్వహించారు. స్వామి వారికి మొక్కుబడిగా వచ్చిన బట్టలు, ఒడి బియ్యం, పసుపు వేలం పాటను రూ.56 లక్షల 15 వేలకు వేలంపాట పాడి సిల్వేరు కనకమల్లేశం దిక్కించుకున్నారని తెలిపారు. అలాగే కొబ్బరి ముక్కలు పోగు చేసుకోవడానికి రూ. 32 లక్షల 15 వేలకు వేలంపాట పాడి జైన నరేష్ దక్కించుకున్నట్లు తెలిపారు. అలాగే స్వామివారికి నిత్య పువ్వులు, దండలు, సరఫరా చేయడానికి, కూరగాయాలు సరఫరాచేయడానికి వేలంపాటలు నిర్వహించినట్లు వివరించారు. పాలు,పెరుగు సరఫరా చేయడానికి, స్వామివారి సన్నిధికి విఐపిలు, పండగలకు ఫొటోలు తీయడానికి వేలంపాటలు నిర్వహించనట్లు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసి సిద్ధప్ప, ఏఈవో అంజయ్య, ఆలయ సూపరింటెండెంట్ నీల శేఖర్, డైరెక్టర్లు సౌజన్యరెడ్డి, రఘువీరారెడ్డి పాల్గొన్నారు. కాగా తలనీలాలు సరైన వేలంపాట రానందున వాయిదా వేసినట్లు చెప్పారు.

## వర్షంలోనూ ఆగని జిపి కార్మికుల సమ్మె



జగదేవ్‌పూర్‌లో వర్షంలో సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులు

**జగదేవ్‌పూర్, జూలై 19 (ప్రభాతవార్త):** రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలను సైతం లెక్క చేయకుండా గ్రామపంచాయతీ కార్మికులు వానలోనే తడుస్తూ డిమాండ్లను నెరవేర్చాలని సమ్మె చేస్తున్నారు. బుధవారం జగదేవ్‌పూర్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట సమ్మెను వర్షంలోనే కొనసాగించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మిక సంఘం నాయకులు యాదగిరి, కనకవ్వ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగాఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని, 30 శాతం పిఆర్‌సిని అమలుచేస్తూ కనీస వేతనం రూ. 19 వేలు, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని అన్నారు. తమ డిమాండ్లను నెరవేర్చే వరకు సమ్మెను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికులు బాలయ్య, మైసయ్య, దేవదానం, నాగరాజు, మల్లేశ్, రేణుక, రవి, లచ్చవ్వ తదితరులు పాల్గొన్నారు.

## ఈవిఎం మిషన్ల పనితీరుపై ఓటర్లకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న రెవెన్యూ అధికారులు

**హుస్నాబాద్ రూరల్, జూలై 19, ప్రభాతవార్త :** హుస్నాబాద్ మండలంలోని మీర్జాపూర్, బల్లునాయక్ తండా, వంగరామయ్యపల్లి గ్రామాలతో పాటు మీర్జాపూర్‌లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలలో బుధవారం ఆసుపత్రిలో పనిచేసే సిబ్బంది, చికిత్సకు వచ్చిన రోగులకు గిరిదావర్ సుహాని ఆధ్వర్యంలో ఈవిఎంమిషన్ల పనితీరుతోపాటు ఓటువేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరక హుస్నాబాద్ ఆర్డీవో బెన్‌షాలోమ్ సూచనలతో వచ్చే ఎన్నికల్లో ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునే తీరును వారికి అర్థమయ్యేలా వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కరీం, ఆయా గ్రామాల సర్పంచ్‌లు లావుడ్య స్వరూపలింగానాయక్, బత్తిని సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ఎంఆర్ రాజశేఖర్

**హుస్నాబాద్, జూలై 19,ప్రభాతవార్త :**
ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం మున్సిపల్ కమిషనర్‌లను బదిలీ చేసిన నేపథ్యంలో బుధవారం హుస్నాబాద్ మున్సిపల్ కమిషనర్‌గా ఎంఆర్ రాజశేఖర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ కమిషనర్‌గా విధులు నిర్వహించిన సుంకె రాజమల్లయ్య హైదరాబాద్‌లోని దమ్మాయిగూడకు బదిలీపై వెళ్లారు. కాగా బాధ్యతలు స్వీక రించిన కమిషనర్ రాజశేఖర్ మాట్లాడుతూ హుస్నాబాద్ మున్సిపాలిటీ అభి వృద్ధికి కృషిచేస్తానన్నారు. అభివృద్ధికి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, కోఆప్షన్‌సభ్యులు, సిబ్బంది, సహకరించాలన్నారు. బాధ్యతలు స్వీకరించిన రాజశేఖర్‌కు పలువురు పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## నేడు డివార్మింగ్ డే

**మిరుదొడ్డి, జూలై 19,ప్రభాతవార్త :** మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని వివిధ గ్రామాల్లో ఈనెల 20న డివార్మింగ్ డే నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తిచేసినట్లు వైద్యాధికారి సమీనాసుల్తానా తెలిపారు. పిల్లల్లో నులి పురుగుల నిర్మూలనకు అల్బెండాజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. పిహెచ్‌సి పరిధిలోని 11 గ్రామాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలో 1 నుంచి 19 యేండ్ల మధ్య వయస్సు కలిగిన 5639 మంది పిల్లలకు ఈ మాత్రలను ఇవ్వడం జరుగుతుందన్నారు. నులి పురుగుల నిర్మూలనకు ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు, ప్రజలు సహకరించాలన్నారు.

# రైతుల గోసలు తీర్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీదే : ఎమ్మెల్యే

**బెజ్జంకి, జూలై 19, ప్రభాతవార్త :**
దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతు సంక్షేమానికి సిఎం కెసిఆర్ కృషి చేస్తుంటే టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ద్వేషంతో మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మండిపడ్డారు. మండల పరిధిలోని దాచారం గ్రామంలో రైతువేదికలో బుధవారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రైతు తీర్మానం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలో నీటి ఎద్దడి, కరెంట్ కోతలతో రైతులు పడ్డ గోసలు ఆత్మహత్యలు ఎవరూ మరిచిపోలేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు అండగా నిలిచి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. రేవంత్‌రెడ్డి అర్థం, పర్థం లేకుండా వ్యాఖ్యాలు చేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో రేవంత్‌రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుపాఠం చెబుతారని హెచ్చరించారు. నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి సత్యనారాయణ దాచారం గ్రామంలోని రైతు వేదికకు వచ్చి మూడు గంటల కరెంటు సరిపోతుం దని తీర్మానం చేయాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు లింగాల నిర్మల, కనగండ్ల కవిత, పెంటమీది శ్రీనివాస్ గౌడ్, లావణ్య, లక్ష్మణ్, తిరుపతి, శ్రీనివాస్‌గుప్తా, నాగరాజు, కచ్చు రాజయ్య, దీటి రాజు, శేఖర్ బాబు, మహేందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

**కుల వృత్తులకు ప్రభుత్వం పెద్దపీట**

రాష్ట్రంలో కుల వృత్తులకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. బుధవారం దాచారంలో నూతనంగా నిర్మించి ముదిరాజ్ కుల సంఘ భవనాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. గత పాలకుల హయాంలో కులవృత్తులు మరుగునపడ్డాయని కానీ నేడు కుల వృత్తులతో ఎంతో మంది ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వర్షంలో తడుస్తూ రిలే నిరాహార దీక్షలు చేస్తున్న దృశ్యం

## వర్షంలో తడుస్తూ కొనసాగిన రిలే దీక్షలు

**డివిజన్ ఇవ్వకపోతే ఓటుతో బుద్ధి చెబుతామంటున్న ప్రజలు**

**రామాయంపేట, జూలై 19, ప్రభాతవార్త:** ఎడతేరపి లేకుండా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలను లెక్కచేయకుండా జేఏసి నాయకులు రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తున్నారు. సోమవారం నుండి రామాయంపేట పట్టణంలో వర్షం కురుస్తున్నప్పటికి రిలే దీక్షలకు మాత్రం ఎలాంటి భగ్నం వాటిల్లడం లేదు. రామాయంపేట పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని ఎకైక లక్ష్యంతో ఇక్కడి ప్రజానీకం చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 115 రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ ఇంతటి భారీ వర్షం కూడ లెక్క చేయకుండా పట్టణాభివృద్ధి కోసం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని రిలే నిరాహార దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం మాత్రం ఎ మాత్రం స్పందించకుండా సినిమా చూస్తున్నట్టుగా చూసి ఊరుకుంటుందని దుయ్యబట్టారు. రామాయంపేట పట్టణాన్ని డివిజన్‌గా ప్రకటించే బాధ్యత మాపైనే ఉందని స్థానిక నాయకులు గుర్తించకపోవడం పట్ల అఖిలపక్షం నాయకులు ఆవేదనను వ్యక్తం చేశారు. ఇప్పటికైనా డివిజన్‌గా ప్రకటించి ప్రజల కలను నేరవేర్చాలని వారు స్థానిక నాయకులను, ప్రభుత్వాన్ని కోరారు. లేకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు పాల్గొన్నారు.

### నిరాశ్రయులైన కుటుంబానికి ఆర్థిక సహాయం

**రామాయంపేట, జూలై 19, ప్రభాతవార్త:** మండలంలోని పర్వతాపూర్ గ్రామానికి చెందిన డప్పు రాజు పూరి గుడిసే గత రాత్రి కురిసిన ఆకాల వర్షానికి కూలిపోవడంతో నిరాశ్రయులైన రాజు కుటుంబానికి మైనంపల్లి సోషల్ సర్వీస్ ఆర్గనైజింగ్ చైర్మన్ డా. మైనంపల్లి రోహిత్‌రావు విషయం తెలుసుకొని ఆర్థిక సహాయం అందించారు. ఆయన ఆదేశాల మేరకు వారి కుటుంబానికి రూ. 5 వేల తక్షణ సహాయం కింద ఎమ్ఎస్ఎస్‌వో సభ్యులు అందించారు. ఎలాంటి సమస్యలు వచ్చిన స్పందిస్తున్న రోహిత్‌రావుకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎమ్ఎస్ఎస్‌వో సభ్యులు కమ్మరి రమేష్‌చారి, డప్పు తిరుపతి, సంతోష్, శిరిగే శ్రవణ్‌కుమార్, ప్రశాంత్, శ్రీకాంత్‌గౌడ్, బాబు, డప్పు దుర్గయ్య, తుపాకుల సంతోష్, ఎండి జలీల్, సిద్దిరాములు, బాబు,బాను, శ్రీధర్,ఎం శ్రీధర్, మహేందర్,మహేష్, ప్రశాంత్,పాషా తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి యువకుడి మృతి

**చిన్నశంకరంపేట, జూలై 19, ప్రభాతవార్త:** చేపల వేటకు వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి యువకుడు మృతి చెందిన సంఘటన మండల పరిధి చందంపేటలో బుధవారం చోటు చేసుకుంది. ఎస్ఐ సుభాష్‌గౌడ్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన స్వామి(30), భవాని దంపతులు వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఉదయం గ్రామ శివారులోని పెద్ద చెరువులో మత్స్యకారులతో కలిసి చెపలను పట్టడానికి వెళ్తున్నానని కుటుంబ సభ్యులతో చెప్పి వెళ్లాడు. చెరువులో వారు ఒక్కొక్కరు ఒక వైపు చేపలను పడుతున్నారు. చేపలను పట్టడానికి స్వామి వల విసరగా ప్రమాదవశాత్తు వల అతని కాళ్లకు చుట్టుకుంది. అది గమనించిన తోటి మత్స్యకారులు అతని వద్దకు వెళ్లేలోపు నీట మునిగి మృతి చెందాడు. మృతునికి తల్లి,పదేళ్లలోపు ఉన్న కుమార్తేలు హర్షిత,తనయలు ఉన్నారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## గజ్వేల్‌లో అరెస్ట్ చేసిన ఆరుగురికి బెయిల్



మాట్లాడుతున్న న్యాయవాదులు

**గజ్వేల్, జూలై 19 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలో 13 రోజుల క్రితం జరిగిన సంఘటనలో పట్టణానికి చెందిన ఆరుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. బుధవారం న్యాయవాదులు ఎన్నెల్లి స్వామి ఆధ్వర్యంలో న్యాయవాదులు నరేష్‌చారి, ప్రశాంత్‌కుమార్, ఆర్.నర్సింలు, రామకృష్ణ, శ్రీధర్, పరమేశ్, అరవిందరెడ్డి, హరీష్‌రెడ్డి, బొగ్గుల సురేష్, అశోక్, చారి, ఎల్లయ్యలు అందరు కలిసి అరెస్ట్ అయిన వారి తరపున వాదనలు వినిపించడంతో గజ్వేల్ మున్సిఫ్ కోర్టు నుండి బెయిల్ మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ సొంత ఖర్చుతో బెయిల్ పిటిషన్ వేయడం జరిగిందని, రెండు సార్లు మెజిస్ట్రేట్ తిరస్కరించగా మరోసారి బెయిల్ పిటిషన్ వేసినట్లు తెలిపారు. మెజిస్ట్రేట్ వాదనలు విన్న తర్వాత బెయిల్ మంజూరు చేసినట్లు తెలిపారు.

## కార్యకర్తల రుణం తీర్చుకుంటా

**టిపిసిసి అధికార ప్రతినిధి హరివర్ధన్‌రెడ్డి**



మహిళలను సన్మానించి మెమొంటోలు అందజేస్తున్న హరివర్ధన్‌రెడ్డి

**గజ్వేల్, జూలై 19 (ప్రభాతవార్త):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా మేడ్చల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ గ్రామ, మండల, మున్సిపల్, కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో బూత్ స్థాయి ఎన్రోలర్స్‌ను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం జగదేవ్‌పూర్ మండల పరిధిలోని కొండపోచమ్మ ఆలయం వద్ద మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోనే చెప్పుకోదగ్గ స్థాయిలో లక్ష మందిని కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులుగా చేర్పించామని హరివర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. తనవంతు బాధ్యతగా ఎన్రోలర్స్‌ను గౌరవించాలనే ఉద్దేశంతో వారికి మెమొంటోతో పాటు శాలువాతో ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని, రానున్న ఎన్నికల్లో మేడ్చల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల రుణం తప్పకుండా తీర్చుకుంటానని, పార్టీ జెండా మోసే కార్యకర్తలను కడుపులో పెట్టుకొని చూసుకుంటామని అన్నారు. రాష్ట్రంలోనే మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీని అగ్రగామిగా నిలుపడంలో కార్యకర్తల కృషి ఎనలేనిదని, వారి కష్టాన్ని వృధా కానివ్వమని, అందరూ గర్వంగా తలెత్తుకునేలా చేస్తామని హామీ ఇచ్చారు. మేడ్చల్ నుండి భారీ కాన్వాయ్‌తో ప్రజ్ఞాపూర్ మీదుగా కొండపోచమ్మ దేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కార్యకర్తల సమావేశంలో పాల్గొన్నారు.



నర్సాపూర్‌లో కురిసిన వర్షానికి పంట పొలాల్లో నిలిచిన నీరు

## నర్సాపూర్‌లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం

**నర్సాపూర్, జూలై 19, ప్రభాతవార్త:** రెండు రోజులుగా నర్సాపూర్‌తో పాటు మండలపరిధిలోని గ్రామాల్లో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండటంతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మంగళ, బుధవారాల్లో వర్షం కురుస్తుంటంవల్ల ప్రజలు ఇండ్లలో నుండి బయటకు రావడంలేదు. దీంతో బస్టాండ్ రోడ్డు నిర్మానుషంగా మారింది. కాగా రైతుల్లో మాత్రం ఆనందం కలుగుతుందని చెప్పవచ్చు. ఆగకుండా వర్షం కురుస్తుండటంతో రైతులు వరినాట్లు వేయడం కుదరడం లేదు కాగా చెరువుల్లో, నీళ్లు వస్తాయన్నా ఆశ, అదేవిదంగా బోర్ బావుల్లో భూగర్భ జలాలు పెరుగుతాయని రైతులు అంటున్నారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటినుండి సక్రమంగా వానలు కురవకపోగా రైతులు ఒకింత ఆందోళనకు గురయ్యారు.ప్రస్తుతం వర్షం కురియడంవల్ల రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. వర్షం తగ్గగానే రైతులు వరి నాట్ల పనుల్లో నిమగ్నమవుతారు

### అధిక వర్షాలతో రైతులు అప్రమత్తంగా ఉండాలి : ఎవో

**జగదేవ్‌పూర్, జూలై 19 (ప్రభాతవార్త):** రెండు మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పత్తి పంటకు నష్టం వాటిల్లే పరిస్థితి ఉందని, రైతులు తగిన చర్యలు తీసుకొని అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయాధికారి వసంతరావు అన్నారు. పత్తిపంటలో నీరు ఎక్కువగా నిల్వ ఉండడం వల్ల దెబ్బతింటుందని, ప్రతి రైతు పొలం చుట్టూ కాలువలు ఏర్పాటు చేసుకొని నీరు నిల్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా అధిక వర్షాలకు పంటలో ఎక్కువ కలుపు వచ్చే అవకాశం ఉన్నందున గడ్డి జాతి కలుపు నివారణకు క్విజలోపాప్ ఇథైల్ 400 మి.లీ లేదా ప్రోపాక్విజాపాప్ 250 మి.లీ ఎకరానికి పిచికారి చేయాలని, గడ్డిజాతి, వెడల్పాటి ఆకుల కలుపు నివారణకు క్విజలోపాప్ ఇథైల్ 400 మి.లీతో పాటు పైరిధాయోబ్యాక్ సోడియం 250 మి.లీ ఎకరానికి పిచికారి చేసుకోవాలని తెలిపారు. కలుపు లేత దశలో 2-4 ఆకుల దశలో పిచికారి చేసుకుంటే కలుపు నివారణ బాగుంటుందని, అధిక వర్షాల వలన ఎక్కడైనా మొక్కలు ఎండిపోవడం గమనించినట్లయితే అక్కడ కాపర్ ఆక్సిక్లోరైడ్ 3 గ్రాములు లేదా కార్బండిజం 1 గ్రాము లీటర్ నీటిలో కలిపి వారం రోజుల వ్యవధిలో రెండుసార్లు మొక్కల అడుగుభాగం తడిచేలా పిచికారి చేసుకోవాలని, పైపాటుగా పోషకాలు అందించడానికి ఎన్‌పికె మిశ్రమం లేదా పొటాషియం నైట్రేట్ లేదా యూరియా 10 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని సూచించారు.

### పిల్లల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలి : సర్పంచ్

**బెజ్జంకి, జూలై 19, ప్రభాతవార్త :** చిన్నపిల్లల ఆరోగ్యంపట్ల అప్రమత్తంగా ఉండాలని సర్పంచ్ పెంటమీది శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని దాచారం గ్రామంలో బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ ఎవిఐ ఫర్టిలిటీ, సందీప్ పిల్లల అసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పిల్లల ఉచిత వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పిల్లలకు పోషకాహారం అందిస్తూ ఎదుగుదలకు కృషి చేయాలన్నారు. ఉచిత వైద్య శిబిరాలు గ్రామీణ ప్రాంత పేదలకు ఎంతో మేలు చేస్తాయని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపిటిసి కొలిపాక రాజు, వైద్యులు సందీప్, రమేష్, బాలవికాస ప్రతినిధి అన్నమేరి సుజాత తదితరులు పాల్గొన్నారు.

### స్నేహితురాలికి అండగా నిలిచిన పూర్వ విద్యార్థులు

**కోహెడ, జూలై 19, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పర్వేద గ్రామానికి చెందిన స్నేహితురాలికి 1999-2000 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. అదే గ్రామానికి చెందిన కంకణాల రజిత భర్త రాజిరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు స్నేహితురాలి కుటుంబానికి అండగా నిలిచారు. ఈ మేరకు బుధవారం బాధిత కుటుంబాన్ని పరామర్శి ంచారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.72,500 ఆర్థిక సహాయాన్ని అందించారు.

### హుస్నాబాద్‌లో ఎస్సీ పోస్టు మెట్రిక్ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అరవింద్, దాసరి ప్రశాంత్**



మాట్లాడుతున్న దాసరి ప్రశాంత్

**హుస్నాబాద్ టౌన్, జూలై 19, ప్రభాతవార్త:** హుస్నాబాద్‌లో ఎస్సీ పోస్టు మెట్రిక్ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అరవింద్, దాసరి ప్రశాంత్ డిమాండ్ చేశారు. బుధవారం ఎస్ఎఐ ఆధ్వర్యంలో వారు చేపట్టిన సైకిల్ యాత్ర 2వ రోజు హుస్నాబాద్‌లోని అంబేద్కర్ చౌరస్తాకు చేరుకోగా గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కొమురయ్య, సిపిఐ నాయకులు మాడిశెట్టి శ్రీధర్ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా అరవింద్, ప్రశాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తోందని, విద్యా సంవత్సరం మొదలై రోజులు గడుస్తున్నా సంబంధిత మంత్రి సమస్యలపై సమీక్ష చేయకపోవడం సిగ్గుచేటన్నారు. విద్యారంగంలో జిల్లా వ్యాప్తంగా ఉన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రెండేళ్లుగా పెండింగ్‌లోఉన్న రూ.5,350 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజ్ రియంబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయాలని, కార్పొరేట్ స్కూళ్లలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. సైకిల్ యాత్రలో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్, సహాయ కార్యదర్శి నాచారం శేఖర్, సంతోష్, నాయకులు ఆముదాల రంజిత్‌రెడ్డి, సుద్దాల భాస్కర్, భరత్, ప్రశాంత్, మధు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్‌లో చేరిన బిజెపి, కాంగ్రెస్ పార్టీకి చెందిన యువకులు

**చిన్నకోడూరు, జూలై 19, ప్రభాతవార్త :** చిన్నకోడూరు మండలం పెద్ద కోడూరుకు చెందిన బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన యువకులు బుధవారం సిద్దిపేటలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ సిద్దిపేట అభివృద్ధిలో రోల్ మోడల్ అని సిద్దిపేట నలు దిశల అభివృద్ధి చెందుతుందన్నారు.పెద్దకోడూరు సమీపంలోనే రంగనాయక సాగర్ జలాశయంతో ఆ ప్రాంత రూపురేఖలు మారాయన్నారు.సిద్దిపేట టూ చిన్నకోడూరు వరకు నలుగు వరసల రహదారి నిర్మించడం జరుగుతుందన్నారు.పార్టీలో చేరినవారిలో దర్శనం రాజు, నాగరాజు,రాజు, పల్లె భిక్షపతి, దర్శనం మహిపాల్, దుద్దెడ ఎల్లయ్య,చిలుక శంకరయ్య, శ్రీకాంత్, కనక చంద్రం, సాయిబాబ,, లింగం, కిట్టు, హరిప్రసాద్‌లు ఉన్నారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వేలేటీ రాధాకృష్ణశర్మ, కాముని శ్రీనివాస్, సర్పంచ్ లింగం, నాయకులు పోచబోయిన శ్రీహరి యాదవ్ తదితరులు ఉన్నారు.

**మా ఓటు మీకే.. ఏకగ్రీవ తీర్మానాన్ని అందిస్తున్న మల్యాల గౌడ కులస్తులు**

నారాయణరావుపేట మండల పరిధిలోని మల్యాల గ్రామ గౌడ కులస్తులు మాఓటు మీకే అంటూ ఏకగ్రీవ తీర్మానం చేసి సిద్దిపేట పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో బుధవారం మంత్రి హరీష్‌రావుకు అందించారు. గ్రామానికి చెందిన గౌడ కులస్తులంతా గంపగుత్త ఓట్లు మీకే వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్‌రావు మాట్లాడుతూ మీ ప్రేమను కాపాడుకుంటూ..మీకు మరింత సేవచేసి మీ రుణం తీర్చుకుంటానంటూ ఏకగ్రీవ తీర్మాణం చేసిన గౌడ కులస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపి ఒగ్గు బాలకృష్ణయాదవ్, ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు తదితరులు ఉన్నారు.



తీర్మానాన్ని హరీష్‌రావుకు అందిస్తున్న మల్యాల గౌడసంఘం నాయకులు

# పాఠశాల ఎదుట గుంత.. ప్రమాదపు అంచున బడిపిల్లలు

**చిన్నశంకరంపేట, జూలై 19, ప్రభాతవార్త:**
అసలే వర్షాకాలం..ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రహరీగోడ లేదు. దానికి తోడు పాఠశాల ముందు ఒక పెద్ద గుంత.ఇక విద్యార్థుల బాధ వర్ణనాతీతం. చిన్నశంకరంపేటమండలం చెన్నాయిపల్లిలోని ప్రాథమిక పాఠశాల ఎదుట పెద్ద గుంతను తవ్వారు. గుంతను ఎవరూ,ఎందుకు తీశారో పాఠశాల వారికి తెలియదు. రెండు రోజులు సెలవులు రావడంతో గ్రామాధికారులు ఎవరైన పనిచేయడానికి తవ్వి ఉంటారని వారు భావించినట్లు ఉపాధ్యాయులు తెలిపారు. గుంతనైతే తవ్వారు కాని, పక్కనే పాఠశాలలో చిన్న పిల్లలు ఉంటారనే బాధ్యత లేకుండా నిర్లక్ష్యంగా పూడ్చకుండా వదిలేశారు. రెండు రోజుల నుండి ఎడతేరపి లేకుండా కురిసిన వర్షానికి ఆ గుంత నీటితో నిండి ఉంది. పిల్లలు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు అందులో పడితే ఎవరిది బాధ్యత అని తల్లితండ్రులు ప్రశ్నిస్తున్నారు. పాఠశాల అంగన్‌వాడి కేంద్రం గవ్వలపల్లి-రామాయంపేట ప్రధాన రహదారిని ఆనుకొని ఉంది. ప్రహరీగోడ ఉంటే పిల్లలు ఆవరణలో ఆడుకుంటూఉండేవారు. ప్రహరీ లేకపోవడంతో బయటకు వెళ్లిన పిల్లలకు కాపల ఉండాల్సి వస్తుందని ఉపాధ్యాయులు తెలిపారు. సంబంధిత అధికారులు గుంతను పూడ్చి వేయాలని ఉపాధ్యాయులు, పిల్లల తల్లితండ్రులు కోరుతున్నారు.



చెన్నాయిపల్లి ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడి కేంద్రాల ముందు ప్రమాదకరంగా ఉన్న గుంత

# వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్**

**నర్సాపూర్, జూలై 19, ప్రభాతవార్త:**
రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ సూచించారు. బుధవారం ఆయన పట్టణంలో ఆకస్మికంగా పర్యటించి మురికికాలువలను, రోడ్లపై నిల్వ ఉన్న నీటిని పరిశీలించి మున్సిపల్ సిబ్బందికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు, రాబోయే రెండు రోజులు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయన్నారు. నిరవధికంగా కురుస్తున్న వర్షాలకు డెంగీ, మలేరియా తదితర సీజనల్ వ్యాధులు వ్యాపించే అవకాశమున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. కరెంటు స్తంబాలను ముట్టుకోవద్దని చెప్పారు.



రోడ్లను శుభ్రం చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్

ఇంటి పరిసరాల్లో నీటి నిలవకుండా చూసుకోవాలని, లేకుంటే దోమలు వ్యాప్తి చెంది రోగాలు కలిగిస్తాయని తెలిపారు. ఈ మేరకు మున్సిపల్ సిబ్బందిని అప్రమత్తం చేసి రోడ్లపై నీరు నిల్వ ఉంటే తొలగించాలని, మురికి కాలువలు నిండి రోడ్డుపై పారుతుంటే అరికట్టాలని సూచించారు. అంతేగాక ప్రజలకు వర్షాల కారణంగా రోగాల బారినపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పారిశుధ్య వాహనాల ద్వార ఆడియో రూపంలో అవగాహన కల్పించడం జరుగుతందని తెలిపారు. అంతేగాక హరితహారంలో ఫిట్టింగ్, మొక్కలు నాటే కార్యక్రమాలను పరిశీలించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ తెలిపారు.



ఆర్థిక సాయం అందజేస్తున్న ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు

## ఇంటికి పెద్దకొడుకులా చిట్కుల్ సర్పంచ్

**గుమ్మడిదల, జులై 19, ప్రభాతవార్త:** ప్రతి ఇంటికి నేనున్నానంటూ పేదింటి పెళ్లికి ఆర్థిక సాయం అందించిన నాయకుడు చిట్కుల్ సర్పంచ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు అని గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామానికి చెందిన మైసయ్య-ప్రమీలమ్మ అన్నారు. వారి కుమారుడు వివాహానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేష్, కానుకుంట ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్ఐని సన్మానించిన ఏరబొగడ యువకులు

**నాగల్‌గిద్ద, జులై 19, ప్రభాతవార్త:** నాగల్‌గిద్ద పోలీసు ఠాణాలో ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన విద్య కిరణ్‌రెడ్డిని బుధవారం మండలంలోని ఏరబొగడ గ్రామ యువకులు పూలమాలలు, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సురేష్, యువకులు పాల్గొన్నారు.

## ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం

**-15వేల అందచేసిన బిజెపి నేత గోదావరిరెడ్డి**



ఆర్థిక సహాయం అందజేస్తున్న బిజెపి నేత గోదావరి అంజిరెడ్డి

**రామచంద్రాపురం, జులై 19, ప్రభాతవార్త:** ఉన్నత చదువులను అందుకునేందుకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోదావరి అంజిరెడ్డి తన వంతు ఆర్థిక సహాయం అందచేశారు. రామ చంద్రాపురం పట్టణంలో నివశించే డీసిఎం డ్రైవర్ సాబెర్ కుమార్తె ఇంజనీరింగ్‌లో బీటెక్ విద్యను అందుకుంటోంది. చదువుకునేందుకు ఆర్థిక స్థోమత లేకపోడంతో తన వంతుగా 15వేల రూపాయల కళాశాల ఫీజు చెక్కు ద్వార బుధవారం అందించినట్లు గోదావరి అంజిరెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు మహిపాల్‌రెడ్డి, లక్ష్మణ్‌రావు, అజాజ్, శంకర్ పాల్గన్నారు.

### బిక్షాటన చేసిన పంచాయితీ కార్మికులు



బిక్షాటన చేస్తున్న పంచాయితీ కార్మికుల దృశ్యం

**ఝరాసంగం, జులై 19, ప్రభాతవార్త:** తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పంచాయితీ కార్మికులు చేస్తున్న సమ్మె బుధవారంతో 14వ రోజుకు చేరుకుంది. సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడాన్ని నిరసిస్తూ బుధవారం కార్మికు లు బిక్షాటన చేసి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిఐటి యు మండల అధ్యక్షులు చంద్రన్న, పంచాయితీ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సంగన్న, కార్మికులు పాల్గొన్నారు.

## బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే



బిఆర్ఎస్ బీమా చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

**మునిపల్లి, జులై 19, ప్రభాతవార్త:** బిఆర్ఎస్ పార్టీలో క్రియాశీల సభ్యత్వం కల్గిన మండలంలోని పెద్దలోడి గ్రామానికి చెందిన నర్సింలు ఇటీవల మృతి చెందగా బుధవారం అందోల్ శాసన సభ్యులు చంటి క్రాంతి కిరణ్ 2లక్షల భీమా చెక్కును అందచేశారు. మృతుడు నర్సింలు నామినికి ఎమ్మెల్యే 2 లక్షల చెక్కును అందించారు. ఈసందర్బంగా ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు బిఆర్ఎస్ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు విజయ్‌కుమార్, కంకోల్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొనగా భీమా చెక్కును అందుకున్న నర్సింలు కుటుంబ సభ్యులు ప్రభుత్వానికి, ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

## గజ్వేల్‌పై అధికార పార్టీకి సవతి తల్లి ప్రేమ

**-బస్టాండ్‌ను పరిశీలించిన సర్దార్‌ఖాన్**



గజ్వేల్ బస్టాండ్ వద్ద మాట్లాడుతున్న సర్దార్‌ఖాన్

**గజ్వేల్, జులై 19 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి నియోజకవర్గమని చెప్పుకోవడానికే తప్ప దేనికీ పనికిరానిదిగా తయారైందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సర్దార్‌ఖాన్ ఆరోపించారు. బుధవారం గజ్వేల్ బస్టాండ్‌ను పరిశీలించారు. రెండుసార్లు గజ్వేల్ నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సిఎం కెసిఆర్ గత పది సంవత్సరాల నుండి గజ్వేల్‌లో బస్టాండ్ నిర్మాణం పూర్తి చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. వేలాది మంది ప్రయాణికులతో గజ్వేల్ బస్టాండ్ రద్దీగా ఉంటుందని, మహిళలకు, విద్యార్థులకు సౌకర్యాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నా చూసిచూడనట్లు వ్యవహరించడం సరైందికాదన్నారు. గత రెండు రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా గజ్వేల్ బస్టాండ్ బురదమయంగా తయారైందని, అధికారులు, ప్రజాప్రతినిధులు బస్టాండ్‌ను పట్టించుకొని నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. గజ్వేల్‌పై సవతి తల్లి ప్రేమ అనడానికి ఇదే పెద్ద నిదర్శనమని, సిద్దిపేటలో బస్టాండ్ కొన్ని నెలల్లోనే పూర్తి చేశారని గుర్తు చేశారు. గజ్వేల్ ప్రజలు చాలా బుద్ధిమంతులని రాబోయే రోజుల్లో ఓటు ఆయుధంతో బుద్ది చెప్తారన్నారు.

### ఇవాస్ ప్రచారకర్తగా జెనీలియా

ఇవాస్‌కి ప్రచారకర్తగా భారతీయ నటి జెనీలియా దేశ్ముఖ్‌ను ఇన్స్ట్రామార్ట్ నియమించింది. ఆమె ఆకర్షణ, సాపేక్షతతో జెనీలియా ఈ బ్రాండ్ పట్ల యువతతో ఆకర్షణను నింపుతుంది. యువతరంతో లోతైన అనుబంధం ఇవాస్ పరి ధినివిస్తరిస్తుంది. వివేకం గల కొనుగోలుదారులతోమమేకమవుతుందని ఆశాభావం వ్యక్తం చేసింది.

# వర్షంలోనే కొత్త చెరువు నూతన తూం నిర్మాణ పనులు

**గతంలో నాసిరకంగా నిర్మించడంతో దెబ్బతిన్న వైనం**
**పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్**

**రామాయంపేట, జులై 19, ప్రభాతవార్త:** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని కొత్త చెరువు నూతన తూము నిర్మాణ పనులు వర్షంలో సైతం జరుగుతున్నాయి. అయితే గతంలో చెరువుకు ఉన్న తూము దెబ్బ తినడంతో స్థానిక మున్సిపల్ చైర్మన్ పల్లె జితెందర్‌గౌడ్ విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి తూము నిర్మాణానికి సంబంధించిన నిధులను మంజూరు చేశారు. దీంతో సంబంధిత కాంట్రాక్టర్ కొత్త తూము నిర్మాణ పనులను ప్రారంభించారు. అయితే రెండు రోజులుగా ఎడతేరపి లేకుండా కురుస్తున్న వర్షాలు గురించి పాఠకులకు తెలిసిందే. వర్షం ప్రారంభమైన మొదటి రోజు పనులు నిలిపివేయగా, బుధవారం నాడు యధావిధిగా నిర్మాణ పనులు సాగుతున్నాయి. వర్షంలో తూము పనులు చేపట్టడం ఎమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. గతంలో నిర్మించిన తూము నిర్మాణం నాసిరకంగా ఉండటంతో తొందరలోనే కూలిపోయిందన్న విమర్శలున్నాయి. ప్రస్తుతం దాని స్థానంలో కొత్త తూము నిర్మాణం చేపడుతున్నారు. అయితే వర్షంలోనూ తూము నిర్మాణ పనులు సాగుతుండటంతో ఎంత వరకు పటిష్టంగా ఉంటుందో అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. వర్షాలు బాగా పడి కొత్త చెరువు నిండితె కింద ఉన్న నివాస ప్రాంతాలు మునుగుతాయని, తొందరగా తూము నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్ భావిస్తున్నట్లు తెలుస్తుంది. అధికారుల పర్యవేక్షణలో నిర్మాణ పనులు జరగాల్సి ఉండగా ఆచరణలో అమలు చేయడం లేదు. నిర్మాణ పనులను స్థానిక మున్సిపల్ చైర్మన్ పల్లె జితెం దర్‌గౌడ్, కౌన్సిలర్ చంద్రపు శోభ కొండలరెడ్డి తదితరులు పర్యవేక్షించారు.



తూమూ నిర్మాణం పనులు జరుగుతున్న దృశ్యం

నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్





ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న డ్వాక్రా సంఘాల మహిళలు

## మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి

**బొంబాయి కాలనీలో దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే**

**రామచంద్రాపురం, జులై 19, ప్రభాతవార్త:** మహిళల స్వయం ఉపాధితో పాటు ఆర్థిక స్వావలంబనకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సంపూర్ణ సహకారం అందిస్తున్నారని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం భారతీ నగర్ డివిజన్ పరిధిలోని బొంబాయి కాలనీలో నాబార్డు సహకారంతో ఈశ్వరాంబ మహిళా సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డ్వాక్రా సంఘాల ఉత్పత్తుల గ్రామ దుకాణంను స్థానిక కార్పోరేటర్ సింధు ఆదర్శ్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభిం ఉత్పత్తులను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళల స్వయం సహాయం సంఘాలకు వివిధ అంశాల్లో శిక్షణ అందించడంతో పాటు వారు తయారు చేసిన ఉత్పత్తులకు మార్కెంటింగ్ సౌకర్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. బ్యాంక్ లింకేజి ద్వార వడ్డీ లేని రుణాలను అందించడంతో పాటు మహిళా పారిశ్రామిక వేత్తలకు రుణాలను అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. కార్య క్రమం లో తెల్లాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ రాములు గౌడ్, రామచంద్రాపురం, భార తీ నగర్ కార్పోరేటర్లు పుష్పనగేష్, సింధూ ఆదర్శ్‌రెడ్డి, నాబార్డ్ జిల్లా మేనేజర్ ఎంవి కృష్ణతేజ, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## సంకల్ప రథ యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



సంకల్ప రథయాత్ర వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

**ఝరాసంగం, జులై 19, ప్రభాతవార్త:** ఈ నెల 29వ తారీఖున జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణానికి టిఎస్ సిపిఎస్ఈయు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాత పెన్షన్ సాధన సంకల్ప రథ యాత్ర చేరుకుంటున్నందున ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి తరలిరావాలని టిఎస్ సిపిఎస్ఈయు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోల శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అమృత్‌లు తెలిపారు. ఈ సందర్బంగా మండల కేంద్రమైన ఝరాసంగంలోని టిఎస్ఎంఎస్, మండల పరిషత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కుప్పానగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో రథ యాత్ర వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి ప్రసంగించారు. కార్యక్రమానికి పద్ద సంఖ్యలో ఉపాధ్యాయ, ఉద్యోగులు హాజరుకావాలని సూచించారు. కార్యక్రమంలో టిఎష్ సిపిఎస్ఈయు మండల నాయకులు వసంత్, కృష్ణ, పాండు, శ్రీనివాస్, నాగరాజ్, సిపిఎస్ ఉద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## వైశ్య రత్న బాలాజీగుప్త సేవలు చిరస్మరణీయం

**మాజీ ఎమ్మెల్యేలు తూంకుంట నర్సారెడ్డి, ఆర్.విఠల్‌రెడ్డి**



సంతాప సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే నర్సా రెడ్డి

**వర్గల్, జులై 19 (ప్రభాతవార్త):** వైశ్యరత్న, నాచగిరి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం అధ్యక్షుడు చిట్టిమిల్ల బాలాజీగుప్త సేవలు చిరస్మరణీయమని గజ్వేల్, రామాయంపేట మాజీ ఎమ్మెల్యేలు తూంకుంట నర్సారెడ్డి, ఆర్.విఠల్‌రెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజమౌళిగుప్తలు పేర్కొన్నారు. బుధవారం నాచగిరి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య సత్రం సమావేశ మందిరంలో బాలాజీగుప్త సంతాప సభను ఆర్యవైశ్య సత్రం ప్రధాన కార్యదర్శి ఎన్‌సి.రాజమౌళి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ బాలాజీగుప్త అందరివాడుగా నిలిచినట్లు తెలిపారు. నాచగిరి ఆర్య వైశ్య సత్రం అభివృద్ధికి ఆయన వెలకట్టలేని సేవలు అందించారని, వృద్ధాశ్రమాలు, శ్రీ కన్యకా పరమేశ్వరి క్షేత్రం, కర్మకాండ భవనాలు నిర్మించి వైశ్యులతో పాటు వైశ్యేతరులకు సైతం అందుబాటులోకి తెచ్చినట్లు తెలిపారు. ముఖ్యంగా ఆర్యవైశ్య సత్రంలో ప్రతి ఒక్కరికి కడుపునిండా నాణ్యమైన భోజనం పెట్టడంతో పాటు వృద్ధాశ్రమంలో అవకాశం కల్పించి ఉచిత సేవలు అందించిన ఘనత ఆయన దక్కించుకున్నట్లు గుర్తుచేశారు. కాగా అప్పటి ముఖ్యమంత్రి దివంగత రోశయ్య సహకారంతో వృద్ధాశ్రమం, శ్రీ కన్యకా పరమేశ్వరి క్షేత్రం నిర్మించి అందుబాటులోకి తెచ్చినట్లు స్పష్టం చేశారు. బాలాజీగుప్త సేవలను గుర్తించిన వివిధ సంస్థలు డాక్టరేట్, వైశ్య రత్న బిరుదులు ప్రకటించి సత్కరించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సత్రం ఉపాధ్యక్షుడు కొమురవెల్లి శంకరయ్యగుప్త, పూర్వ ఏడిఈ కృష్ణారెడ్డి, నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు బచ్చు పాండురంగంగుప్త, నాచగిరి ఆలయ మాజీ సభ్యుడు సత్యనారాయణగుప్త, వైశ్య సంఘం నేతలు నారాయణగుప్త, పల్లెర్ల రవీందర్‌గుప్త, శ్రీరామ్ రంగయ్యగుప్త, హరినాథ్‌గుప్త, జూలూరి రంగయ్యగుప్త, పొద్దుటూరి పాండురంగంగుప్త, సిద్ధి బిక్షపతిగుప్త, చిట్టిమిల్ల శ్రీనివాస్‌గుప్త, తోట బిక్షపతిగుప్త, అయిత సత్యంగుప్త, దొంతుల సత్యనారాయణగుప్త, వెంకటయ్యగుప్త, కైలాస ప్రభాకర్‌గుప్త, జిల్లా కల్యాణ్‌గుప్త, రామిని రాజుగుప్త, నాయిని యాదగిరి, తోట ముత్యాలు, సుల్తాన్, యాదగిరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముత్తిరెడ్డి

## కాంగ్రెస్ హయాంలోనే రైతులకు కష్టాలు

**కాంగ్రెస్, బీజేపీలు ఎన్ని కుట్రలు చేసిన సాగవు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి**

**చేర్యాల, జులై 19, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూసి కాంగ్రెస్, బీజేపి పార్టీలు ఓర్వలేకపోతున్నాయని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. రేవంత్‌రెడ్డి ఇటివల మూడు గంటల కరెండు సరిపోతుందన్న చేసిన వ్యాఖ్యలపై బుధవారం మండలంలోని ముస్త్యాల గ్రామంలోని రైతు వేదికలో ముస్త్యాల క్లస్టర్‌కు సంబంధించిన రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముత్తిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ హాయంలోనే రైతులు కష్టాలు పడ్డారని, సిఎం కెసిఆర్ పరిపాలనలో రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉంటే ప్రతి పక్షాలు ఓర్వలేకపోతున్నాయన్నారు. దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో రైతులకు నిండుగా కరెంటు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. కాంగ్రెస్, బీజేపి నాయకులు ఎన్ని కుట్రలు చేసిన వారి ఆటలు సాగవన్నారు. రైతు సంక్షేమమే కేసిఆర్ లక్ష్యమని, రైతుబంధూ, రైతుభీమ పథకాలతో రైతుల గుండెల్లో కేసిఆర్ నిలిచిపోయాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మూడు గంటలు కరెంటు సరిపోదా అని అనడం, ఉచిత పథకాలపై వ్యంగ్యంగా మాట్లాడటం సరైందికాదన్నారు. మరోసారి కాంగ్రెస్ వస్తే రైతులకు కన్నీళ్ళు, కష్టాలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉల్లంపల్లి కర్ణాకర్, బిఆర్ఎస్ మండలాధ్యక్షుడు అనంతుల మల్లేశం, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ సుంకరి మల్లేశం, వైస్ ఎంపిపి తాండ్ర నవీన్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి సభ్యులు శ్రీధర్‌రెడ్డి, గ్రామ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రేపాక నాగేశ్వర్, పిఏసిఎస్ చైర్మన్ వంగ చంద్రారెడ్డి, మూడు మండలాల యూత్ అధ్యక్షులు శివగారి అంజయ్య, ఎఎంసి డైరక్టర్ తాటికొండ సదానందం, వీరన్నపేట సర్పంచ్ కొండపాక బిక్షపతి, టిఆర్ఎస్ నాయకులు ఆకుల రాజేష్ పాల్గొన్నారు.

## పంట పొలాల్లోకి డ్రైనేజీ మురికినీరు

**- నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు**
**- తక్షణమే పరిష్కారం చూపాలని డిమాండ్**



మురికి కాల్వ ద్వారా పంటపొలాలకు వెళ్తున్న మురికి నీరు

**గుమ్మడిదల, జులై 19, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండల కేంద్రం శివారు బొంతపల్లి అనుకొని ఉన్న పలు పంట పొలాలోకి, బొంతపల్లిలోని పలు కాలనీలో పరిశ్రమల కాలుష్య వ్యర్థ జలాలు మురికి నీరు డ్రైనేజీ ద్వారా వచ్చి తాము పంటను పండిం చుకోలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్బంగా రైతులు మాట్లాడుతూ బొంతపల్లి గ్రామంలోని పలు కాలనీలో అలాగే పలు పరిశ్రమల మురికినీరు, కాలుష్య వ్యర్థ జలాలు డ్రైనేజీ పూర్తిస్థాయిలో నిర్మించకపోవడం వల్ల సరాసరి తమ పొలాల్లోకి వస్తున్నాయని తద్వారా తాము పంటను పండించుకోలేక నష్టపోతున్నామనిఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను ఇప్పటికే పలుసార్లు అధికారులకు, స్థానిక ప్రజాప్రతినిధులకు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి తమ సమస్యకు తక్షణమే పరిష్కారం చూపాలని లేకుంటే భారీ ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

## సమ న్యాయం జరగాలంటే యూనియన్ సివిల్ కోడ్ ఉండాల్సిందే : ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**గజ్వేల్, జులై 19 (ప్రభాతవార్త):** దేశ వ్యాప్తంగా జరుగుతున్న పరిణామాల గాలి తెలంగాణతో పాటు ముఖ్యమంత్రి నియోజకవర్గానికి కూడా సోకిందని చెప్పటానికి గజ్వేల్‌లో జరిగిన సంఘటనలే నిదర్శనమని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో గత 13 రోజుల క్రితం రెండు వర్గాల ప్రజల మధ్య జరిగిన సంఘర్షణలో గాయపడ్డ కాశమైన సందీప్‌ను పరామర్శించి జైలుకు వెళ్ళిన వారి కుటుంబసభ్యులను పరామర్శించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశంలో చాలా సమస్యలు ఉన్నాయని, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో యూనియన్ సివిల్ కోడ్ అవసరమని చాలా మంది అభిప్రా యపడుతున్నారన్నారు. గజ్వేల్‌లో జరిగిన సంఘర్షణలో ఓ వర్గానికి ఒక న్యాయం మెజారిటీ వర్గ ప్రజలకు మరో న్యాయం జరిగిందని, మెజారిటీ ప్రజలు జైలులో ఉంటే మరో వర్గానికి చెందిన వారికి బెయిల్ దొరకడమేమిటని ప్రశ్నించారు. మెజారిటీ వర్గ ప్రజలను చులకనగా చూడడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి సంఘటనలు జరు గకుండా ఉండాలని, దేశంలో సమ న్యాయం ఉండాలని, కులం, మతం, ప్రాంతాల మీద చట్టం మారకూడదని, యూనియన్ సివిల్ కోడ్ తెచ్చే దిశగా నరేంద్రమోడి నాయ కత్వంలో బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. మతం, కులం పేరుపై ప్రొటక్షన్ తీసుకోవడం అనేది భారత రాజ్యాంగానికి వ్యతిరేకమైన అంశమని, దీనిని భారత ప్రజలు గమనించాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకుడు కప్పర ప్రసాద్‌రావు, ధరం గురువారెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్‌యాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు నలగామ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రాములు, పట్టణ అధ్యక్షుడు మధుసూదన్, నాయకులు ఎల్కంటి సురేష్, నందన్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అత్నూర్‌లో రైతు బీమాకై దరఖాస్తు చేసుకుంటున్న రైతుల దృశ్యం

## రైతు బీమాకు దూరంగా 731 మంది రైతులు

**బీమా చేసుకోవాలని గ్రామాల్లో అవగాహన**

**న్యాల్‌కల్, జులై 19, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భీమాను అర్హులైన రైతులందరూ విధిగా భీమా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఎన్ లావణ్య సూచించారు. బుధవారం మండల వ్యవసాయ అధికారి ఎన్ లావణ్య మాట్లాడుతూ 18 సంవత్సరాల నుంచి 59 సంవత్సరాల లోపు రైతులు తమకు ఒ గుంట భూమి ఉన్నా ఎలాంటి ఖర్చు లేకుండా రైతు భీమా చేసుకోవచ్చన్నారు. భీమా చేసుకున్న రైతులు మృతి చెందితే ఆ కుటుంబానికి పక్షం రోజుల్లో 5 లక్షల రూపాయలను అందచేయడం జరుగుతుందన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో 1204 మంది రైతులు కొత్త పట్టాపాసుపుస్తకాలు పొందారని, అయితే 404 మంది రైతులు మాత్రమే రైతు భీమా చేయించుకున్నారని, ఇంకా 731 మంది రైతులు రైతు భీమా చేయించుకోవాల్సి ఉందన్నారు. రైతు భీమా కోసం రైతులు తమ ఆధార్ కార్డు, నామిని ఆధార్‌కార్డు, పట్టాపాసుపుస్తకం జిరాక్సు పత్రాలను తమ క్లస్టర్ ఏఈఓలకు అందచేస్తే సరిపోతుందన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులకు రైతు భీమాపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు.

## నేటి నుంచి నూలి పురుగు నివారణ కార్యక్రమం

**మునిపల్లి, జులై 19, ప్రభాతవార్త:** ఈ నెల 20వ తారీఖు నుంచి 27వ తేదీ వరకు వారం రోజుల పాటు కార్యక్రమాన్ని మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించనున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ తెలిపారు. నూలి పురుగు నివారణ కొరకు అల్బెండజోల్ మాత్రలను 3 సంవత్సరాల నుంచి 19 సంవత్సరాల వయసు గల వారు మాత్రలు వేసుకోవాలని సూచించారు. అల్బెండజోల్ ఆసుపత్రి సిబ్బంది అందించిన మాత్రలను నమిలి చప్పరించిన తరువాత నీరు త్రాగాలన్నారు. ఆహారం తీసుకున్న తరువాతే మాత్రలు వేసుకో వాలన్నారు. మాత్రలు ఇంటి దగ్గర వేసుకునుటకు సిబ్బంది అందచేయకూడదన్నారు.

## గొడిగార్‌పల్లిలో పంచాయితీ భవన నిర్మాణానికి శ్రీకారం

**-భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే**



పంచాయితీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్(కోహీర్), జులై 19, ప్రభాతవార్త:** నియోజకవర్గంలోని కోహీర్ మండలంలోని గొడిగార్‌పల్లి గ్రామంలో నూతన పంచాయితీ భవన నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాణిక్‌రావు మాట్లాడుతూ గ్రామంలో 20 లక్షల రూపాయలతో పంచాయితీ భవనాన్ని నిర్మిస్తున్నట్లు పేర్కొ న్నారు. గ్రామాల అభివృద్దే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటి చైర్మన్ పెంటారెడ్డి, మాజీ చైర్మన్ రామకృష్ణారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు నర్సింలు, మాజీ మండల అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, ఎస్సీ విజిలెన్స్ కమిటి సభ్యులు రామకృష్ణ బంటు, గ్రామ సర్పంచ్ అనుసూజమ్మ తుక్కప్ప, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు నర్సింలు, నాయకులు వాసు నాయక్, నర్సింలు, రత్నం, రమేష్, రాచన్న, బింకం సింగ్, ఎల్లారెడ్డి, రాములు, కిషన్, కాశం అలీ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హరీష్‌రావుపై అనుచిత వ్యాఖ్యలు తగవు

**అఖిలపక్ష నాయకులకు ఢిల్లీ వసంత్ సూచన**



విలేఖరులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నేత ఢిల్లీ వసంత్

**జహీరాబాద్, జులై 19, ప్రభాతవార్త:** జహీరాబాద్ ప్రాంత అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్న రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావుపై అఖిలపక్ష నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని బిఆర్ఎస్ నేత ఢిల్లీ వసంత్ పేర్కొన్నా రు. బుధవారం పట్టణంలోని తన కార్యాలయంలో ఢిల్లీ వసంత్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి సమావేశం అయ్యారు. ఈ సందర్బంగా ఢిల్లీ వసంత్ మాట్లాడుతూ మంగళవారం జహీరాబాద్ పట్టణంలో చెరుకు రైతుల ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి అఖిలపక్ష నాయకులు మంత్రి హరీష్‌రావుపై చేసిన వ్యాఖ్యలు సరికాదని, చెరుకు రైతులకు బకాయి బిల్లులు చెల్లించేలా ఎంపి బిబి పాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావు, డిసిఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్‌లతో కలిసి కేన్ కమీ షనర్, కర్మాగారం యాజమాన్యంతో చర్చిం బకాయి బిల్లులు చెల్లిం చేలా చర్యలు తీసుకున్నట్లు, బిల్లులు చెల్లించేందుకు లిఖిత పూర్వక హామీ సైతం చేసినట్లు గుర్తు చేశారు. భారత దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా తెలంగాణలో చెరుకు రైతులకు చెల్లిస్తున్నట్లు బిల్లులు చెల్లించ డం లేదని గుర్తు చేశారు. అఖిలపక్ష నాయకులు రైతులను పక్కదారి పట్టించి తమ రాజకీయ పబ్బం గడుపుకునేందుకు యత్నిస్తున్నట్లు విచారం వ్యక్తం చేశారు. సిద్దిపేట, గజ్వేల్‌లా జహీరాబాద్ ప్రాంతం అభివృద్ది చెందేలా కృషి సల్పుతున్న మంత్రి హరీష్‌రావుపై అఖిలపక్ష నాయకులు విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. స్వార్థ రాజకీయాల కోసం రైతులను వాడుకోవడం తగదని ఢిల్లీ వసంత్ హితువు పలికారు.

### అమెజాన్ డీల్స్ వెనుక నైనా మాలిక్ కృషి

ప్రేమ్‌డే వేడుక మెంబర్‌లకు మాత్రమే కాకుండా దేశవ్యాప్తంగా ఉన్న కస్టమర్‌లను ఆనందపరిచేదుకు అవిశ్రాంతంగా పని చేస్తున్న అమెజాన్ ప్రైమ్ ప్రోగ్రామ్ మేనేజర్ (డీల్స్) నైనా మాలిక్ చేస్తున్న కృషి తెరపైకి వచ్చింది. అమెజాన్ లో చేరిన నైనా కస్టమర్‌లను సంతోషపెట్టడానికి నిరంతరం పని చేస్తూనేవున్నారు. ఈ ప్రోగ్రామ్ మేనేజర్‌గా ఆమె ప్రైమ్‌సభ్యుల కోసం సాటిలేని డీల్ అనుభవాన్ని నిర్వహించడానికి ప్రయత్నిస్తున్నారు.

### ఈ నెల 22 నుంచి అంతర్జాతీయ దేవాలయల కన్వెన్షన్ ఎక్స్ పో

అంతర్జాతీయ దేవాలయాల కన్వెన్షన్ ఎక్స్‌పో ప్రపంచంలోని పురాతన నగర మైన వారణాసిలోని రుద్రాక్ష్ కన్వెన్షన్ సెంటర్‌లో జులై 22 నుంచి 24వ రకు నిర్వహించనున్నట్లు టెంపుల్ కనెక్ట్ ఐటీసిఎక్స్ వ్యవస్థాపకుడుగిరీష్‌కులకర్ణి వెల్లడించారు.